# రెడ్డిరాజుల వారసత్వ వస్తు సంగ్రహాలయం

మరియు

# పరిశోధనాశాల

## రెడ్డి రాజ్య అవతరణ

కాకతీయ రాజులు తమ పరిపాలనలోని కొన్ని ప్రాంతాలకు రెడ్డి కులస్థులను తమ సామంతరాజులుగా నియమించుకున్నారు. **1323**లో ఢిల్లీ సుల్తాను కాకతీయుల మీద దండెత్తి ప్రతాపరుద్రుని ఓడించటంతో కాకతీయుల పరిపాలనకు తెరపడింది. అప్పటిదాకా సామంతులుగా ఉన్న రెడ్డిరాజులు ఆనాటినుండి సర్వస్వతంత్రులుగా తమను ప్రకటించుకోవడంతో రెడ్డిరాజ్యం అవతరించింది. అద్దంకిని రాజధానిగా చేసుకొని మొట్టమొదట రెడ్డిరాజ్యాన్ని స్థాపించినవారు ప్రోలయ వేమారెడ్డి. **1325** నుండి **1448** వరకు సుమారు నూరు సంవత్సరాలు పైబడి వీరి పరిపాలన కొనసాగింది. మొట్టమొదట అద్దంకిని రాజధానిగా చేసుకొన్న వీరు తదుపరి కాలంలో కొండవీటికి అక్కడినుండి రాజమహేంద్రవరానికి తమ రాజధానిని మార్చారు.



# రెడ్డి వెల్‌ఫేర్ అసోసియేషన్స్, శ్రీశైలం

(రి.180/1980) - కర్నూలు జిల్లా - ఆంధ్రప్రదేశ్
ఫోన్: 08524-287286, 287145

మన సంస్థ, పరమపావనమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్ర సన్నిధిలో మారుతున్న సామాజిక, రాజకీయ, స్థానిక పరిస్థితుల దృష్ట్యా 1980వ సం॥న స్థాపించబడినది. పుణ్యక్షేత్రములయందు సత్రాల నిర్మాణం, నిత్యాన్నదానం, యోగ్యత-ఆవశ్యకత ఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్థికసహాయం చేయుట, వృద్ధాశ్రమాల నిర్వహణ, విద్యాలయాల స్థాపన, రెడ్లు మరియు రెడ్డిరాజుల గత వైభవాన్ని ముందుతరాలకు అందించుట మొదలగు సామాజిక కార్యక్రమాలు చేపట్టు ప్రధానోద్దేశ్యముతో ఈ సమాఖ్య ఏర్పాటు గావించడమైనది.

**ప్రస్తుతం మన సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు:**

**పుణ్యక్షేత్రాల వద్ద వసతి గృహాలు:**

కొండవీటి సేవా సదనం (నిత్య అన్నదాన సత్రం) - **శ్రీశైలం**

నీలం సంజీవరెడ్డి నిలయం (కాటేజీల సముదాయం) - **శ్రీశైలం**

రెడ్డి భవనం - **తిరుపతి**

రాఘవ నిలయం - **భద్రాచలం**

బాలాజీ భవనం - **జమలాపురం - ఖమ్మం జిల్లా**

అతిథి గృహం - **ఫిరంగిపురం (కొండవీడు) - గుంటూరు జిల్లా**

**విద్యా కార్యక్రమాలు**

విద్యాలయాలు - చిన్న దోర్నాల, ప్రకాశం జిల్లా

విద్యార్థుల వసతి గృహాలు - చంపాపేట, హైదరాబాదు మరియు అనంతపురం


విద్యార్థినుల వసతి గృహం - ఉప్పల్, హైదరాబాదు

పేద, ప్రతిభ గల విద్యార్థులకు ఉపకార వేతనాలు

గ్రూప్-1, సివిల్ సర్వీసు పరీక్షలకు తయారగు పేద ఔత్సాహికులకు సహాయ సహకారాలు

**వృద్ధాశ్రమం :** నీలం సంజీవరెడ్డి నిలయం - శ్రీశైలం

బాలాజీ భవనం - **జమలాపురం - ఖమ్మం జిల్లా** **(Ph.: 7989578878)**



కోరుకొండ దేవాలయ కుడ్య చిత్రాలు


కోరుకొండ దేవాలయ కుడ్య చిత్రాలు

**కళ్యాణ మండపాలు :** శ్రీశైలం, శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ, భద్రాచలం, జమలాపురం

**గ్రంథ ప్రచురణ :** వేమన చరిత్ర, వేమన పద్యాలు, భక్త మల్లారెడ్డి కథ - రెడ్ల చరిత్ర, రెడ్డి రాజుల చరిత్ర (ఇంగ్లీషు-తెలుగు), చరిత్రలో రెడ్ల ఇంటి పేరు-గోత్రాలు శ్రీశైలం దేవాలయ శాసనాలు-చరిత్ర, చరిత్రలో శైవం రెడ్లు, చరిత్రలో వైష్ణవం రెడ్లు, చరిత్రలో నాయకురాలు నాగమ్మ.

## రెడ్డిరాజుల చరిత్ర


క్రీ.శ.12వ శతాబ్దం నుండి క్రీ.శ. 15వ శతాబ్ధం వరకు ప్రముఖంగా పేరుగాంచిన రెడ్డి వంశీయులు గోన, చెఱకు, రేచర్ల, విరియాల, మల్యాల అద్దంకి, కందుకూరు, కొండవీడు, రాజమహేంద్రవరం రాజ్యాల పాలకులు చెప్పుకోదగినవారు. రెడ్లు తరువాత కాలంలో పాలేగాళ్లు, సంస్థానాధీశులు, జమీందార్లుగా చెలామణి అయ్యారు. మధ్యయుగ ఆంధ్రదేశంలో సామంత రాజ్యాల ప్రాబల్యం ఎక్కువగా ఉన్నదని చెప్పబడినది. ఈ సామంతపాలకులు రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, మత, సాహిత్యాలకు ఎంతగానో కృషిచేశారు. రెడ్డిరాజులు మధ్యయుగంలో కోటలు, దేవాలయాలు, విగ్రహప్రతిష్టలు, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలును, చెరువుల, కాలువలు, బావులు నిర్మాణాలు చేపట్టినారని శిలాశాసనాలు, తామ్రశాసనాలు మరియు సాహిత్య గ్రంథాలయందు ప్రావించారు. అవి మన పూర్వీకుల చరిత్రకు ఆధారాలుగా నిలిచాయి. వాటిని భద్రపరచవలసిన బాధ్యత, అవసరం మనపై ఉన్నది. కొండవీటి కొండల ప్రాంతమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపర్యాటక కేంద్రముగా అభివృద్ధిపరచే కార్యక్రమాన్ని చేపట్టినందున అచట కొండవీటి వారసత్వ ప్రదర్శనశాల నిర్మాణము చేపట్టడమైనది.

## కొండవీడు సాంస్కృతిక వారసత్వ సంగ్రహాలయం, అధ్యయన, పరిశోధన కేంద్రం, కొండవీడు

రెడ్డి రాజుల కాలంనాటి సాంస్కృతిక సంపదను పండిత పామరులకు అర్థవంతంగా చూపించాలనే ధ్యేయంతో అఖిల భారత రెడ్డిసంక్షేమ సమాఖ్య, శ్రీశైలం వారి ఆధ్వర్యంలో ఇక్కడ ఒక సంగ్రహాలయం (మ్యూజియం) నిర్మాణం లో ఉంది. ఈ మ్యూజియం కేవలం రెడ్డి యుగం నాటి పురావస్తు సంపదను (ప్రతికృతులను) ప్రదర్శించడమే గాక రెడ్డి రాజ్యాల చరిత్రపై పరిశోధన జరిపేవారికి, జ్ఞానార్జనపరులకు నిలయమై, శిల్పాల, శాసనాల గనులుగా, చరిత్ర భాండాగారంగా వర్ధిల్లాలనే ధ్యేయంతో ఈ మ్యూజియం నెలకొల్పడం జరుగుతుంది. అంతేగాక, ప్రజలలో చారిత్రక దృక్పథం కల్పించడానికి, ప్రాచీన కళాఖండాల నిర్మాణాల ప్రాధాన్యతను గుర్తించేటట్లు చేయడమే ఈ మ్యూజియం యొక్క లక్ష్యం.

మ్యూజియం భవనం (98' × 99') 3 అంతస్తుల్లో 30,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణంలో ఉంది. దీనివ్యయం (నిర్మాణం, వస్తు సేకరణ కలిపి) మొత్తం 9 కోట్ల రూపాయలు. ఈ మొత్తంను విరాళాల రూపంలో సేకరించవలసి ఉంది. దాతలు ముందుకొస్తే వారి పేరుతో గేలరీలు నిర్మించబడతాయి. ఇందులో మొత్తం 6 గేలరీలు ఉంటాయి.





## ప్రగతి పథంలో వస్తు సంగ్రహాలయం

రెడ్డి రాజుల చరిత్రను పునర్జీవింపచెయ్యటానికి, సంగ్రహాలయ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. మొత్తం మూడు అంతస్థుల ఈ సముదాయంలో ఇప్పటికి గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం పూర్తయింది.

### మొదటి దశలో:

**అ) రాగి, రాతి శాసనాలలోని రెడ్డి రాజుల చరిత్రకు సంబంధించిన**

i) రాజ్య సరిహద్దులు

ii) కోటలు, కట్టడాలు

iii) వాణిజ్య, వ్యాపార కలాపాలు

iv) విజయయాత్రలు

v) దాన శాసనాలు

vi) కళలు, సాంస్కృతిక జీవనం

వంటి వాటి నకళ్ళు తయారు చేసి ప్రవర్తించటం

**ఆ) వివిధ వంశాలరెడ్డి రాజుల వంశ వృక్షాల పునరుద్ధరణ**

i) కొండవీడు, రాజమండ్రి, కోరుకొండ, కందుకూరు

ii) రేచర్ల, చెఱుకు

### రెండవదశలో

**అ) రెడ్డి రాజుల రాగి, రాతి విగ్రహాల తయారీ**

i) గోనబుద్ధారెడ్డి

ii) అనవేమారెడ్డి

iii) కుమారగిరి రెడ్డి

iv) యోగి వేమన తదితరులు

**ఆ) రెడ్డి రాజుల చరిత్రలో ముఖ్య గట్టాలను ఫైబర్ గ్లాస్‌తో నిర్మించి ప్రదర్శించటం.**

ఉదా: శ్రీనాథుడు సింగభూపాలుని నుంచి కటారిని పొందటం

**ఇ) రెడ్డి రాజులు పోషించిన కవులు, కావ్యాల చిత్ర పటాలను గీయించటం**

ఉదా: శ్రీనాథుడు, ఎర్రా ప్రగడ, వేమన

**ఈ) కొండవీడు సూక్ష్మ నమూనా తయారీ**

## మూడవ దశలో

అ) రెడ్డి నారీమణుల విగ్రహాల తయారీ

ఉదా: నాగమ్మ

మల్లమ్మ

హేమారెడ్డి

ఆ) కొండవీటి సామ్రాజ్య అనంతరం ఏర్పడిన వివిధ రెడ్డి సంస్థానాధీశుల చారిత్రక విశేషాలను సేకరించి భద్రపరచటం






### విరాళములు అందచేయు విధానము

**ఆసక్తి, అనురక్తి గల దాతలు తమ విరాళాలు నగదు రూపంలోకాని / చెక్కులు / డి.డి. లను ప్రధాన కార్యదర్శి, రెడ్డి వెల్‌ఫేర్ అసోసియేషన్, శ్రీశైలం - 518101 పేర చెయ్యగలరు.**


**వనం వెంకట్రామిరెడ్డి**
అధ్యక్షులు
9440065962

**గొల్మారు తాతిరెడ్డి**
ప్రధాన కార్యదర్శి
9440750309

**తోదేటి నరసింహారెడ్డి**
కోశాధికారి
9848603434



పిల్లలమర్రి దేవాలయం